

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 306 | పేజీలు - 08 | వెల - 05/- | సోమవారం 02-11-2026

పల్లె వెలుగు తెలుగు దినపత్రిక ESTD : 2012

ప్రకటనలు ఇవ్వబడును

మీ ప్రకటనకు మేమే వేదిక... విస్తృత పాఠక లోకం పరకు!

జన్మదిన శుభాకాంక్షలు | వివాహ / శుభకార్యాల ప్రకటనలు
సంతాపం / శ్రద్ధాంజలి | స్థలం / భూమి / ఇల్లు ప్రకటనలు
రాజకీయ ప్రకటనలు | ఉద్యోగ ప్రకటనలు
షాప్ / వ్యాపార ప్రారంభోత్సవాలు | విద్యా / ఆసుపత్రి ప్రకటనలు
లీగల్ నోటీసులు | టెండర్లు / ఇతర వాణిజ్య ప్రకటనలు
డాక్యుమెంట్ / పాస్‌పోర్ట్ మిస్సింగ్ నోటీసులు

మీ ప్రకటన.. మా పత్రికలో... వేగంగా - విశ్వసనీయంగా

ఎడిటర్: ఎం. మహేష్ యాదవ్ | 9440394488 | 9849499960

‘జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ’..

- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి జైలుకు పంపిస్తామన్న రాహుల్
- ‘ఆయన తర్వాత మీ వంతే’ అంటూ ప్రధానికి హెచ్చరిక
- 2024 ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ
- 15 శాతం ఓటర్ల పేర్లు తొలగించారని వ్యాఖ్య
- దేశ సంపద కొంత మంది చేతుల్లోనే ఉందని విమర్శ

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.



2

ప్రధాని మోదీని రావణుడితో పోల్చిన సీఎం

- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన
- మోదీపై రేవంత్ రెడ్డి విమర్శలు
- తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను వానరసేనగా అభివర్ణించిన సీఎం
- ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని ఆరోపణ
- దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లను తొలగించారని వెల్లడి



2

రేవంత్ వ్యాఖ్యలు అవమానకరం అంటూ బీజేపీ ఎదురుదాడి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీని రావణుడితో పోల్చారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న ‘ఛలో ఢిల్లీ’ నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను ‘వానర సేన’గా అభివర్ణించారు.ఆదివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని ఉటంకించారు. “శ్రీలంకలో రావణుడిని ఓడించడానికి రాముడికి సహాయం చేయడానికి వానర సేన ఎలా తరలివెళ్లిందో, అదేవిధంగా రావణుడి లాంటి మోదీని ఓడించడానికి తెలంగాణ నుంచి మా వానర సేన ఢిల్లీకి

13 కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీల్లో ఎన్నికలు

మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు 48.03 శాతంగా వెల్లడి

- ఏపీలో 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్
- సాయంత్రం 5 గంటలకు ముగిసిన పోలింగ్.. క్యూలో ఉన్నవారికి అవకాశం
- నగరాల్లో తక్కువ, చిన్న పట్టణాల్లో అధిక పోలింగ్ శాతం నమోదు
- నవంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి



ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆసక్తిగా వార్డు సభ్యులు ఎదురుచూస్తున్న పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను వెల్లడించనున్నారు.

రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే 8 చోట్ల చైర్‌పర్సన్‌తో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగిలిన స్థానాలకు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. నిర్దేశిత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చున్న ఓటర్లందరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99 లక్షల మంది ఓటర్లు అర్హత పొందగా, 11,000 పైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.



ఓటింగ్ సరళి.. ఆసక్తికర గణాంకాలు

మిగతా 2లో

అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ తీవ్ర హెచ్చరిక


- అమెరికా, ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ స్పందన
- భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామన్న సుప్రీం లీడర్ ఖొమైనీ
- సర్వసన్నద్ధంగా ఉండాలని సైనిక దళాలకు ఆదేశాలు
- ఒకవైపు దౌత్య చర్చలు, మరోవైపు యుద్ధ హెచ్చరికలతో ఉద్రిక్తత



2లో

తమిళనాడు సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్

- ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న ‘మురసు’ తుఫాను
- విద్యుత్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతింటాయని అంచనా
- పునరుద్ధరణకు తమిళనాడు సాయం కోరిన చంద్రబాబు
- సిబ్బందిని, యంత్రాలను పంపుతామని హామీ ఇచ్చిన తమిళనాడు సీఎం
- ఇప్పటికే ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ విద్యుత్



2

గేట్లు మూసేయండి..

రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- బెంగళూరు ఆసుపత్రిలో రాప్తాడు బాధితురాలిని పరామర్శించిన మంత్రి లోకేశ్
- విద్యార్థుల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పాఠశాలల్లో మొదటి పీరియడ్ తర్వాత గేట్లు మూసివేయాలని నిర్ణయం
- బాలికను సొంత కూతురిలా చూసుకుంటామని కుటుంబానికి భరోసా



2


రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పటిష్ఠం చేసే దిశగా ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా గేట్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఓ పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని

రాప్తాడు ఘటనలో కీలక పరిణామం..

- నిన్న రాప్తాడులో బాలికపై రంపంతో దాడి
- ఆత్మకూరు అడవుల్లో పట్టుకునేందుకు యత్నించగా రాళ్ల దాడి
- ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపినట్టు పోలీసుల వెల్లడి
- నిందితుడు హేమంత్ పరిస్థితి విషమం, ఆసుపత్రికి తరలింపు
- బెంగళూరులో చికిత్స పొందుతున్న బాధితురాలు గోపిక



2లో



2లో

బంగాళాఖాతంలో తుపానుగా మారిన తీవ్ర

వాయుగుండం

- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా రూపాంతరం
- రేపటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం
- నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటనున్న తుపాను
- తీరం దాటే సమయంలో గంటకు 120 కి.మీ వరకు గాలుల వేగం
- ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాలకు తుపాను హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారింది. దీనికి ‘మురసు’ అని నామకరణం చేయడం తెలిసిందే. ప్రస్తుతం ఇది ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో, దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలు జారీ చేసింది. ఈ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, పెను గాలులు సంభవించే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్..

రీపోలింగ్ కు డిమాండ్

- పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు
- ఓటు వేయనన్న జగన్
- తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందనుకుంటారని వెల్లడి
- రీపోలింగ్ జరిపితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యలు



కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందులలో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు. పులివెందులలోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన జగన్, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని,

మిగతాది 2లో

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్..

రీపోలింగ్ కు డిమాండ్

జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందులలో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు.

పులివెందులలోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన జగన్, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని, అంతా సవ్యంగా ఉందని ప్రజలు అనుకుంటారు. కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. పులివెందులలో ఎన్నికలు రద్దు చేసి, రీపోలింగ్ పెడితేనే వచ్చి ఓటేస్తాను. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలకు తెలియాలి. ఇవాళ ఓటు పోతుంది.. రేపు మీ ఆస్తులే పోతాయి. ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు చంద్రబాబు చేతిలో తోలుబొమ్మలు" అని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందన్న జగన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు 80 పోలింగ్ బూత్‌లకు గాను, 70కి పైగా బూత్‌లలోకి తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు రానివ్వలేదని జగన్ ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే టీడీపీ వర్గీయులు బూత్‌లను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను అడ్డుకుని, ఓటరు స్లిప్పులు లాక్కున్నారని మండిపడ్డారు. కొన్నిచోట్ల ఓటర్లను వెనక్కి పంపి, వారి ఓటు ముందే పడిపోయిందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి చేయడంతో ఆమె చేతికి గాయమైందని తెలిపారు.

ఈ దౌర్జన్యాలపై పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేశారని జగన్ ఆరోపించారు. ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయని విమర్శించారు.

ఆర్వో కార్యాలయం ఎదుట దీక్ష

పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయానికి చేరుకున్న జగన్, తమ పార్టీకి చెందిన సుమారు 70 మంది పోలింగ్ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో సహా ఆర్వోకు ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "ఈ ఎన్నికల నిర్వహణ తీరు చూస్తే వ్యవస్థలో సంస్కరణలు ఎంత అవసరమో అర్థమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు. తాను ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే ఎన్నికలు ఆగిపోయేవని, కానీ ప్రజాస్వామ్య నిబంధనలకు గౌరవం ఇచ్చి సంయమనం పాటించానని అన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క అధికారి భవిష్యత్తులో విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు.

'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

"జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ" అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.

2024 ఎన్నికల తర్వాత దేశంలోని 15 శాతం మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ పేర్కొన్నారు. ఆ ఎన్నికలు చట్టవిరుద్ధంగా జరిగాయని, ప్రజల తీర్పును దొంగిలించారని ఆరోపించారు. ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానమని, ఇది అత్యంత తీవ్రమైన కేసుల్లో ఒకటని అభివర్ణించారు. ఈ ఆరోపణలకు ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాలే ఆధారమని చెప్పారు.

దేశ సంపద కొంత మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని రాహుల్ విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని అన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులకు హక్కులు దక్కడం లేదని ఆరోపించారు. దేశం ఇద్దరు ముగ్గురు సంపన్నుల సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.

అందరూ స్వేచ్ఛగా జీవిస్తూ, తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలని ఆకాంక్షించారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని చెప్పారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయబోమని అన్నారు. ప్రేమ, అహింస మార్గంలోనే పోరాడతామని, అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మాత్రం అనుమతించబోమని హెచ్చరించారు.

ఈ ఆందోళన ఏ ఒక్క పార్టీ కోసం కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమని ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. మరోవైపు, ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణలో అనర్హులు, మరణించినవారు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, నకిలీ పేర్లను గుర్తించి తొలగిస్తున్నామని వివరిస్తోంది. సవరణలో గుర్తించిన 13.39 కోట్ల పేర్లన్నీ అర్హులైన ఓటర్ల తొలగింపుగా భావించరాదని స్పష్టం చేసింది. పేర్లు తొలగించిన, అర్హులైన ఓటర్లు నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవచ్చని తెలిపింది.

గేట్లు మూసేయండి..

రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు

పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మంత్రి లోకేశ్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధిత బాలికను తన సొంత కూతురిలా భావించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగానే కాకుండా, తాను వ్యక్తిగతంగా, స్థానిక శాసనసభ్యురాలిగా పరిటాల సునీత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా సంప్రదించాలని సూచించారు. రాప్తాడు పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో, నిందితుడు కార్మికుడి ముసుగులో లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడని మంత్రి తెలిపారు. ఈ దాడిని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై దాడులకు పాల్పడే వారికి అదే చివరి రోజయ్యేలా కఠిన చర్యలు ఉంటాయని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దాడి జరిగిన వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంలో తక్షణమే స్పందించిన పోలీసులను మంత్రి అభినందించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, రాబోయే 48 గంటలు చాలా కీలకమని వైద్యులు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని అందరూ ప్రార్థించాలని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ తీవ్ర హెచ్చరిక

అంతర్జాతీయ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. తమ దేశంపై అమెరికా



లేదా ఇజ్రాయెల్ మళ్లీ దాడికి పాల్పడితే, ఎలాంటి భౌగోళిక పరిమితులు లేకుండా తక్షణమే, శక్తిమంతంగా బదులిస్తామని స్పష్టం చేసింది. ప్రపంచంలో ఎక్కడైనా దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు సర్వసన్నద్ధంగా ఉండాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ దేశ సాయుధ దళాలను ఆదేశించారు.

ప్రస్తుత వివాదం మొదలైన తర్వాత తొలిసారిగా దేశంలోని ముగ్గురు ఉన్నత సైనిక కమాండర్లతో మొజ్తబా ఖమేనీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. "శత్రువులు మళ్లీ సైనిక లేదా ఉగ్రవాద దాడులకు దిగితే, ఆ ఘర్షణలు ఎప్పుడు, ఎలాంటి పరిస్థితుల్లో ముగుస్తాయో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సైన్యం, ఇరాన్ ప్రజలే నిర్ణయిస్తారు" అని మొజ్తబా స్పష్టం చేసినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. "శత్రు దేశాల భౌతిక, అభౌతిక ఆస్తులన్నింటినీ లక్ష్యం చేసుకునేలా టార్గెట్ డేటాబేస్‌ను నవీకరించాలని సూచించారు.

ఈ సమావేశంలో సైనిక కమాండర్లు కూడా తమ సంసిద్ధతను ఖమేనీకి వివరించారు. పర్షియన్ గల్ఫ్ తీరం, హర్మూజ్ జలసంధి, ఒమన్ గల్ఫ్ సహా దేశ సరిహద్దుల వద్ద గరిష్ఠ స్థాయిలో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. ఆయుధాలు, నిఘా పరికరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తిని గణనీయంగా పెంచినట్లు నివేదించారు. సైనిక నిఘాను బలోపేతం చేయడం, స్వదేశీ రక్షణ సామర్థ్యాలను విస్తరించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

మరోవైపు, ఇరాన్ ఉన్నత భద్రతా అధికారి మొహసెన్ రెజాయ్ మాట్లాడుతూ.. తమపై దాడి జరిగితే విధ్వంసకరంగా దెబ్బతీస్తామని, కొత్త ఆయుధాలను ఉపయోగిస్తామని హెచ్చరించారు. అయితే, అమెరికా తమ ఏడు షరతులకు అంగీకరిస్తే దౌత్యానికి ఇంకా అవకాశం ఉందని తెలిపారు. ఆంక్షల ఎత్తివేత, అమెరికా సైనిక ఉనికిని తగ్గించడం, స్తంభింపజేసిన ఆస్తుల విడుదల, చమురు మినహాయింపుల పునరుద్ధరణ వంటివి ఈ షరతులలో ఉన్నాయి.

ఈ హెచ్చరికల నేపథ్యంలోనే తెరవెనుక దౌత్యపరమైన చర్చలు కూడా కొనసాగుతున్నాయి. అయితే చర్చలు బాగానే సాగుతున్నప్పటికీ, ఇరాన్ "అంత నమ్మదగినది కాదు" అని, అవసరమైతే వారి అణు కేంద్రాలపై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది.

బంగాళాఖాతంలో తుపానుగా మారిన తీవ్ర వాయుగుండం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ఉదయం 11:30 గంటల సమయానికి ఈ తుపాను నైరుతి, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 560 కిలోమీటర్లు, నెల్లూరుకు 630 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 640 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 660 కిలోమీటర్ల దూరంలో ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తోంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, 'మురసు' తుపాను రానున్న 24 గంటల్లో మరింత బలపడి నవంబర్ 2వ తేదీ ఉదయం నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2వ తేదీ రాత్రి 11.30 గంటల నుంచి తెల్లవారుజాము 4:00 గంటల మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉంది. నెల్లూరు, నర్సాపురం మధ్యలో ఇది తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో 'మురసు' తీవ్ర తుపాను రూపంలో ఉంటుందని, గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరప్రాంత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని సూచనలు జారీ చేసింది.

13 కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీల్లో ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి విభిన్నంగా కనిపించింది. ప్రధాన నగరాల్లో ఓటర్లు ఓటు వేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోగా, చిన్న పట్టణాలు, మున్సిపాలిటీల్లో మాత్రం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు పోలింగ్ శాతం 48.03%గా నమోదైంది. ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది. అదే సమయంలో చిన్న పట్టణాల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు తుది పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉం కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని, రీపోలింగ్ నిర్వహించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఒంగోలులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. పాలకొండలో ఓ నవ వధువు పెళ్లి దుస్తుల్లోనే పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. మొత్తం మీద, పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు నవంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపుపైనే ఉంది.

ప్రధాని మోదీని రావణుడితో పోల్చిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేదల ఓట్లను తొలగించి, బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓట్లను తొలగించారని, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన విమర్శించారు. కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి మోదీ మూడోసారి అధికారం చేపట్టారని, ఈ వర్గాలపై ఆయన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రేవంత్ దుయ్యబట్టారు. కాగా, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ వ్యాఖ్యలను 'అవమానకరమైనవి'గా ఖండించింది. ప్రజలను విభజించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని, వారి చరిత్ర అంతా ఇదేనని ఆ పార్టీ ఎదురుదాడి చేసింది.

రాప్తాడు ఘటనలో కీలక పరిణామం..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాప్తాడు పాఠశాల విద్యార్థినిపై దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పరారీలో ఉన్న నిందితుడు హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆత్మకూరు సమీపంలోని అటవీ ప్రాంతంలో నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, అతను పోలీసులపై రాళ్లతో దాడికి యత్నించాడు. దీంతో ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన హేమంత్‌ను అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. **వివరాల్లోకి వెళితే...** రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థినిపై ఆమె బంధువైన హేమంత్ దారుణంగా దాడి చేసిన విషయం తెలిసిందే. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదిలోకి ఎలక్ట్రిక్ రంపంతో (చైన్‌సా) ప్రవేశించిన హేమంత్.. బాలిక తల, ముఖం, వీపు భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కాళ్లకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం నిందితుడు రంపాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. తీవ్ర గాయాలపాలైన బాలికను తొలుత అనంతపురం ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆమె ప్రస్తుతం మణిపాల్ ఆసుపత్రిలోని పీఐసీయూలో చికిత్స పొందుతోంది. ఈ కేసును సవాలుగా స్వీకరించిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. హేమంత్ ఆత్మకూరు సమీపంలోని అడవుల్లో దాక్కున్నట్టు సమాచారం అందడంతో, ప్రత్యేక బృందాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. లొంగిపోవాలని పోలీసులు సూచించినప్పటికీ, హేమంత్ వారిపైకి రాళ్లు విసురుతూ తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కొందరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. సుమారు ఆరు రౌండ్ల కాల్పులు జరిపినట్టు సమాచారం. బుల్లెట్ గాయాలతో కుప్పకూలిన హేమంత్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

తమిళనాడు సీఎం విజయ్‌కు
ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌పై 'మురసు' తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు చర్యలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా పొరుగు రాష్ట్రాల సహకారం కోరుతూ ఆయన ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు ఫోన్ చేశారు. తుపాను కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, పునరుద్ధరణ పనుల కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే తుపాను వల్ల పెద్ద సంఖ్యలో విద్యుత్ స్తంభాలు దెబ్బతినే అవకాశం ఉందని చంద్రబాబు తమిళనాడు సీఎంకు వివరించారు. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను వేగంగా పునరుద్ధరించేందుకు అవసరమైన సిబ్బందిని, యంత్ర సామగ్రిని ఆంధ్రప్రదేశ్‌కు పంపాలని కోరారు. చంద్రబాబు విజ్ఞప్తికి తమిళనాడు సీఎం విజయ్ వెంటనే సానుకూలంగా స్పందించారు. ఏపీకి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, తక్షణమే సిబ్బందిని, యంత్రాలను పంపుతామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఇటీవల సంభవించిన 'ఆర్నబ్' తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించే పనుల్లో తెలంగాణ విద్యుత్ సిబ్బంది ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. ఈ పనులు కొనసాగుతుండగానే మరో తుపాను హెచ్చరికలు రావడంతో ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. అవసరాన్ని బట్టి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకోవాలనే యోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

సహజ వనరులను పొదుపుగా వాడుకోవాలి

మహానంది, పల్లె వెలుగు సహజ వనరులను పొదుపుగా వాడుకోవాలని చలమ ఫారెస్ట్





రేంజ్ ఆఫీసర్ నాగభూషణం పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం బసాపురం గ్రామంలో పర్యావరణహిత జీవనశైలిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు దినచర్యలో సాధ్యమైనంత మార్పులు చేసుకోవాలనన్నారు. అడవుల, వణ్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒకరి బాధ్యత అన్నారు. యోగాను ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. మొక్కలు నరకవద్దని, నిషేధిత ప్లాస్టిక్ వినియోగించవద్దని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిద్దామని, ఇంధన వనరులను పొదుపుగా వినియోగించాలని కోరారు.ప్రాణికోటి జీవనశైలికి ఉపయోగపడే సరక్షిత నీరు, గాలి సద్వినియోగానికి పాటుపడాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను క్రమంగా తగ్గిస్తూ క్లాత్ వస్తువులను వినియోగించాలని, పేపర్ వినియోగంలో పొదుపు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, ఎఫ్ఎస్ఓలు విజయవర్ధన్, మద్దిలేటి స్వామి, బీట్ ఆఫీసర్లు త్యాగరాజు, వర్మ, రమాదేవి, ప్రొటెక్షన్ వాచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సున్నిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారుల అప్రమత్తత అవసరం.

ఆదోని (పల్లె వెలుగు): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో యెమ్మిగనూరు మున్సిపాలిటీలో



గుర్తించిన సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలను ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) పరిశీలించారు. ఈ తనిఖీల్లో యెమ్మిగనూరు డీఎస్పీ, తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిస్థితి, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారుల సన్నద్ధతను ఆర్డీవో సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడంలో రెవెన్యూ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కీలకమని ఆర్డీవో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఎర్రగుంట్లలో తులసి రెడ్డి ప్రచారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 1: కూటమి ప్రభుత్వం పాలనలో అమలు చేసిన



సంక్షేమమే ప్రచార అస్త్రాలుగా చేసుకొని మండలం నుండి తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతి రెడ్డి తులసిరెడ్డి ఆదివారం ఎర్రగుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మహిళలను వృద్ధులను అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి దిగానని, ప్రజలు తనను ఆశీర్వదించి విజయం చేకూర్చేలా అందరూ తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఎర్రగుంట్ల గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దే రెడ్డి నాగలక్ష్మమ్మకు, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి దేరెడ్డి నాగ లక్ష్మమ్మ, రఘు స్వామి రెడ్డి, వై జగన్మోహన్ రెడ్డి దూదేకుల సిద్దయ్య, బాల అంకిరెడ్డి నాగిరెడ్డి శేగిరెడ్డి వెంకటరమణారెడ్డి దేరెడ్డి గోవిందరెడ్డి ,జనసేన నాయకుడు వేణుగోపాలాచారి, అల్లా వలి మల్లు నాగిరెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు బనగానపల్లె మండలం సాధుకొట్టం గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి కుమారుడు వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,వైఎస్సార్సీపీ నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి .

నంద్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ప్రశాంతంగా పోలింగ్.

● పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ. ● ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో ఇప్పటివరకు ఐదు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోంది. నంద్యాల పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించడం జరిగింది.
జిల్లాలోని నంద్యాల, బేతంచెర్ల, డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో ఈరోజు పోలింగ్ జరుగుతోంది. అన్ని ప్రాంతాల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పురుష, మహిళా పోలీసు సిబ్బందికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా ఓటర్లందరికీ విజ్ఞప్తి ఏమిటంటే, స్థానిక యంత్రాంగానికి, పోలీసు శాఖకు సహకరిస్తూ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.
అలాగే అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ఎన్నికల సిబ్బందికి, పోలీసు సిబ్బందికి సహకరించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

వైసీపీ నాయకులు తప్పుడు మార్గం మానుకోండి.

● ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకొండి. ● ఎన్నికల నిబంధనలు, నియమావలిని నేను ఎక్కడ ఉల్లంగించలేదు. ● నంద్యాలలో వైసీపీ దొంగ ఓట్లు వేయకుండా ఉండేందుకే నేను వార్డుల్లో పర్యటిస్తున్నా. ● నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వైసీపీ నాయకులు తప్పుడు మార్గం మానుకోండి, ఓటర్ల మనసు గెలుసుకొని ఓట్లు వేయించుకోండి, పోలింగ్ బూతుల వద్ద, క్యూ లైన్ల వద్ద ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని వైసీపీ నాయకులు అడగడం తప్పు, ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు ఓటు హక్కు వినియోగించుకునే బాధ్యత ప్రతి ఓటరుపై ఉంది. వాటిని వైసీపీ నాయకులు చేడగొడతాం అంటే ఇక్కడ ఊరుకునేదిలేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.
ఆదివారం నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల సరళిని నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కలియ తిరుగుతూ పరిశీలించారు.
ఈ సందర్భంగా నంద్యాల 13 వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఖండే. శ్యాంసుందర్ లాల్ ను ఎన్నికలు ఎలా జరుగుతున్నాయ్ అని అడిగి ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పలు వార్డులోని క్యూ లైన్ల వద్దకే వెళ్లి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని ఓటర్లను ఇబ్బంది పెడుతున్నారని, ఇది వైసీపీ నాయకులకు మంచిది కాదన్నారు. దొంగ ఓట్లతో గెలువాలని చూసే వైసీపీ నాయకుల ఆటలు నంద్యాలలో సాగవని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కేమిపని అన్ని వార్డు ల్లో కలియ తురుగుతున్నారని ప్రశ్నిస్తున్నారని, నంద్యాల ఎంపీగా తనకు నంద్యాల పట్టణ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, వారి బాగుకోసం, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూసే భాద్యత ఎంపీగా తనపై ఉందన్నారు. వైసీపీ నాయకుల మాదిరిగా తాను నంద్యాలలలో ఏ పోలింగ్ బూతులోకి వెళ్ళలేదని, వైసీపీ నాయకులే పోలింగ్ బూతుల్లోకి వెళ్లి తంబులాలు తీసుకుంటున్నారని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శలు చేశారు. భారత ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ నంద్యాల ఓటర్లు ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం మాత్రమే చేశానని, నేను నంద్యాల పట్టణంలో పర్యటన చేస్తే వైసీపీ నాయకులు ఎందుకు ఉలుకు అని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందనే ఆరోపణలు.

☛ ఓటర్లను తరలిస్తున్న ఆటోలపై అధికార పార్టీ నాయకులు, అభ్యర్థుల స్టిక్కర్లు ఉన్నాయంటూ ఫిర్యాదులు.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను తీసుకువస్తున్న ఆటోలపై అధికార పార్టీ నాయకులు, అభ్యర్థులకు సంబంధించిన స్టిక్కర్లు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ఈ అంశంపై సంబంధిత ఎన్నికల అధికారులు తగిన స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? ఫిర్యాదులపై స్పందిస్తున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.
ఎన్నికల నిబంధనల అమలులో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి అత్యంత అవసరం.
ఈ ఆరోపణలపై ఎన్నికల అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించాలని, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య హితవాదులు కోరుతున్నారు.
ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుతంగా సాగేందుకు అధికారులు అన్ని రాజకీయ పార్టీల విషయంలో సమాన ప్రమాణాలతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

గాజులపల్లెలో టీడీపీ ఎన్నికల ప్రచారం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఆదివారం గాజులపల్లె-2 ఎంపీటీసీ బుడ్డా శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి కిలారి లక్ష్మీదేవి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైకిల్ గుర్తులపై ఓటు వేసి మద్దతు తెలిపి, గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, పడకండ్ల నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



జడ్పిటిసి అభ్యర్థుల పోటీ రసవత్తరం

☛నువ్వా! నేనా! అన్న రీతిలో ప్రచారం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: బండి ఆత్మకూరు మండలంలో జడ్పీటీసీ అభ్యర్థుల పోటీ రసవత్తరంగా మారింది. ఇరువురు అభ్యర్థులు నువ్వా! నేనా! అన్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయాలలో 30 సంవత్సరాల పాటు ఇరువురు అభ్యర్థులకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో ఓటర్లను కూడగట్టుకునేందుకు తమ రాజకీయ శక్తులన్నీ ప్రయోగిస్తున్నారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి తులసి రెడ్డి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో బండి ఆత్మకూరు మండల జడ్పిటిసి సభ్యుడుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అభ్యర్థిగా తాతి రెడ్డి మండలానికి కొత్తవారే అయినప్పటికీ, న్యాయవాదిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో అన్ని వర్గాల ప్రజల నుండి వ్యక్తిగత సంబంధాలు ప్రజాభిమానం పెంచుకున్నారు. ఈ కారణంగానే మండల ప్రజలు తనను ఆదరిస్తారన్న గట్టి నమ్మకంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాజకీయ కురుక్షేత్రంలోకి అడుగు పెట్టారు. ఇప్పటికే మండలంలోని గ్రామాలలో పర్యటించి, ప్రజల మద్దతు సంపాదించుకుంటున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తనను గెలిపిస్తారని తాతిరెడ్డి గట్టి నమ్మకంతో ఉన్నారు. నాలుగు రోజుల క్రితం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సంత జూటూరు గ్రామంలో పార్టీ అభ్యర్థులతో బహిరంగ సభను నిర్వహించారు. రాజకీయ అండదండలతో రాష్ట్రస్థాయిలో పదవులు నిర్వహిస్తున్న తులసి రెడ్డి, భవిష్యత్తులో జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవిని దక్కించుకునే అవకాశం లభించబోతుందని బహిరంగ సభలో చెప్పారు. ఎందుకు ప్రజలంతా తులసి రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేస్తున్న సభ్యులందరికీ ఒకే వేదిక పైకి రప్పించి ప్రజలకు పరిచయం చేశారు. ఎమ్మెల్యే ఆశీస్సులు మెండుగా లభించడంతో తులసి రెడ్డి మండలంలోని గ్రామాలలో ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్న జనసేన బిజెపి నాయకుల సహకారంతో ముందుకు తండ్రి తులసి రెడ్డి రాజకీయ ప్రయాణంలో తనయుడు మనీష్ రెడ్డి రాజకీయ అడుగులు వేస్తున్నారు.ఇక వైయస్సార్ పార్టీ తరపున పోటీ చేస్తున్న దేశ వెంకటరామిరెడ్డి కూడా గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో పనిచేస్తూ ఉన్నారు. ఊహించని రీతిలో రామిరెడ్డి రాజకీయ ఆరంగ్రేటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1995లో సంత జూటూరు లోని రైతు సేవ పరపతి సహకార సంఘానికి బండి ఆత్మకూరు కు చెందిన ఇటికేల సుబ్బారెడ్డి చైర్మన్గా నామినేషన్ వేస్తే, రామిరెడ్డి డమ్మి అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ల పరిశీలనలో చిన్న సుబ్బారెడ్డి పేరును తిరస్కరించడంతో, అనుకోని రీతిలో రామిరెడ్డి పోటీలో దిగాల్సి వచ్చింది. తర్వాత జరిగిన ఎన్నికలలో చైర్మన్గా విజయం సాధించారు. తర్వాత మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసి రాజకీయ అనుభవం గడించారు. ప్రస్తుతం ఊహించని రీతిలో కూడా జడ్పిటిసి అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలోకి దూకాల్సి వచ్చింది. అభ్యర్థుల ఎంపికలు కొందరు నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో జడ్పిటిసి అభ్యర్థిగా దేసును వైయస్సార్ పార్టీ ప్రకటించింది. మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆశీస్సులు అండదండలతోనే ప్రస్తుతం ఎన్నికలలో పోటీకి దిగారు. గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపేందుకు మూడు రోజుల క్రితం గ్రామాలలో సభలో నిర్వహించాలని వైయస్సార్ పార్టీ పోలీసులను అనుమతి కోరినప్పటికీ, శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు వైఎస్ఆర్ పార్టీ సభలకు అనుమతి ఇవ్వలేదు. తిరిగి సోమవారం ఈర్నపాడు, సంత జుటూరు, బండి ఆత్మకూరు గ్రామాలలో సభలను నిర్వహించేందుకు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సన్నాహాలు చేసుకుంటున్నారు. పార్టీ సభల అనంతరం కార్యకర్తలలో మరింత ఉత్సాహం పెరిగే అవకాశం ఉంటుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

ఎంపీటీసీల అభ్యర్థుల ప్రచారంలో అదే జోరు

మండలంలో 14 ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచారం విషయంలో కూడా అదే జోరు కొనసాగుతూ ఉంది. గ్రామాలలో రెండు పార్టీల అభ్యర్థులు నువ్వా నేనా అనే రీతిలో హుషారుగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలలో ఏడు స్థానాలను మహిళలకు కేటాయించారు. ప్రధానంగా మండల పరిషత్ అధ్యక్ష స్థానం బీసీ మహిళలకు కేటాయించడం జరిగింది. బీసీ ఎంపీటీసీ అభ్యర్థులుగా ప్రకటించిన స్థానాలలో రెండు పార్టీలకు చెందిన నాయకులు తమ పంతాన్ని నెగ్గించు కునేందుకు రాజకీయ ఎత్తుగడలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామాలలో సామాన్య ప్రజలు పనులకు వెళుతూ ఉండటంతో, తమ ప్రచారాన్ని సాయంత్రం పూట నిర్వహించుకుంటున్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలను ఓట్లు వేయమని అభ్యర్థిస్తూ రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారాలలో మునిగి తేలుతున్నారు. మిమ్మల్నే నమ్ముకున్నాం! మమ్మల్ని గట్టెక్కించే భారం మీదే! నందు ఓటరు మహాశయులను ప్రాధేయపడుతున్నారు.

జీవన విధానం పై అవగాహన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: బండి యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానం,



ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ప్రభాత్ ఫార్మసీ కళాశాలలో యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు పర్యావరణ పరిరక్షణపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా మరియు అటవీ శాఖ రేంజ్ సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా యోగా, ప్రాణాయామం, ధ్యానం మరియు నిత్య జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.

అలాగే బి ఆర్ ఐ సి ఎస్ ప్రాముఖ్యత, సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వనరుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు మరియు అటవీ శాఖ సిబ్బందితో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, అడవులు మరియు వన్యప్రాణులను సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం, కాలుష్య నివారణకు కృషి చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు.

విద్యార్థులు, అధ్యాపకులు మరియు అటవీ శాఖ సిబ్బంది చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

గాజులపల్లెలో జోరుగా వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాజులపల్లె -1,2 వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థులు భూపని వెంకటరమణ, కనుమల లక్ష్మీదేవిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో





గాజులపల్లె గ్రామంలో ఆదివారం ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, వైసీపీ నేత, వైఎస్ఆర్సిపి నాయకులు కనుమల బొజ్జయ్య, చౌటపల్లె నరసింహ, మీనిగా నారాయణ, రామకృష్ణ, మాబు వలి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో ఉద్రిక్తత..

టీడీపీ--జనసేన నేతల మధ్య తీవ్ర వాగ్వాదం!

రంగంలోకి దిగిన పోలీసులు.. శంకర్‌నగర్‌లో బందోబస్తు.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని శంకర్‌నగర్‌లో ఆదివారం ఉద్రిక్త వాతావరణం






నెలకొంది. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నేతల మధ్య ప్రారంభమైన మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఇరువర్గాల నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ ప్రాంతంలో కొంతసేపు కలకలం రేగింది. స్థానికంగా ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇరువర్గాలను అక్కడి నుంచి చెదరగొట్టి, వారికి సర్దిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు శంకర్‌నగర్‌లో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘటన నేపథ్యంలో స్థానికంగా ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.

కూటమి నాయకులకు ఒక న్యాయం. ప్రతిపక్ష నాయకులకు మరో న్యాయమా?





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డి ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు యథేచ్ఛగా తిరుగుతూ రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తుంటే పోలీసులకు కనిపించడం లేదా? ప్రతిపక్ష నాయకుల విషయంలోనే ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వివక్షకు తావుండకూడదు. ప్రజల హక్కులను, ప్రతిపక్ష గొంతుకను అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. ప్రజలే అన్నింటికీ సమాధానం చెబుతారు అని అన్నారు.

కొత్తూరు,గగ్గటూరు, తొగర్చేడులో టీడీపీ ఎన్నికల ప్రచారం జోరు..



పాణ్యం నవంబర్ 1 పల్లె వెలుగు : మండలంలోని కొత్తూరు, గగ్గటూరు, తొగర్చేడు గ్రామాల్లో ఆదివారం జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థితో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి నంద్యాల రవికుమార్ ఆయా గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో పాణ్యం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రవికుమార్ హామీ ఇచ్చారు. బ్యాలెట్ నమూనాను చూపిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ జయరాం రెడ్డి,టీడీపీ నాయకులు మిలటరీ సుబ్బారెడ్డి, నరేంద్ర రెడ్డి, మనోహర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి శివమోహన్ రెడ్డి, సురేష్, రామహుస్సేన్, రామచంద్రారెడ్డితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన శివాలయం ప్రతిష్ఠ కార్యక్రమం నకు హాజరయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి





బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలం అల్వకొండ గ్రామం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి నూతన శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు అయి స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి

కాకనూరులో తాతి రెడ్డికి అపూర్వ స్వాగతం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకనూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం కాకనూరు గ్రామం చేరుకున్న తాతి రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కాకనూరు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త పరమేశ్వర్ రెడ్డి కొద్దిరోజుల క్రితమే శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని తమ గ్రామ పెద్దలతో కలసి పార్టీకి మద్దతు తెలుపుతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థి తులసి రెడ్డిని పారిశ్రామికవేత్త పరమేశ్వర్ రెడ్డిని కార్యకర్తలు పూలమాలలతో సత్కరించారు. గ్రామంలోని నాయకులంతా తనకు మద్దతు తెలపడం పట్ల తులసి రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు తమ ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దే రెడ్డి నాగ లక్ష్మమ్మకు, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ నర్ల నాగేశ్వర్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు ఉదయ్ కుమార్ రాజమోహన్ వీరం రెడ్డి రామిరెడ్డి సుబ్బయ్య యాదవ్ నల్ల ప్రతాపరెడ్డి జక్కం శివారెడ్డి , జనసేన నాయకుడు సురేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో బాధపడే వారిని
ఆదుకోవడమే వసుధ ఫౌండేషన్ లక్ష్యం

బనగానపల్లె,నవంబర్ 1, పల్లెవెలుగు అనారోగ్యంతో బాధపడే వారిని ఆదుకోవడమే వసుధ ఫౌండేషన్ లక్ష్యం అని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు టంగుటూరి



శీనయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల పరమేశ్వర రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శీనయ్య కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి 27 వేల రూపాయలను పంపిణీ చేశారు .బనగానపల్లె కు చెందిన షేక్ సబీరా కు 10 వేలు, వడ్డే రమణమ్మ 10వేలు , కోడి పుల్లన్న కు 7వేలు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల పరమేశ్వర రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వసుధ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడుతున్న చాలామంది కి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని వసుధ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగేశ్వర రెడ్డి ,డాన్స్ మాస్టర్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుళరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేసిన ఆలయ అర్చకులు ఈ కార్యక్రమం లో రవికుమార్ రెడ్డి, నందవరం ఎంపీటీసీ 1 చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

యాగంటి దేవస్థానం దర్శించుకున్న ఇన్కమ్ టాక్స్ అధికారులు





బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు మండలం లోని యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీ సర్వేష్ కమీషనర్-ఇన్కమ్ టాక్స్, శ్రీ దివాకర్, కమీషనర్-ఇన్కమ్ టాక్స్ మరియు శ్రీ శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ ఆలయానికి విచ్చేయడం జరిగినది. స్వామి వారికి ప్రత్యేకపూజలు జరిపి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. కార్యక్రమం నందు ఆలయ చైర్మన్ బండి మౌలీశ్వర రెడ్డి, డాక్టర్ రాజనీష్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

నంద్యాలలో 50 శాతం దాటని పోలింగ్..
ఓటర్లలో మారిన ఆలోచనా ధోరణా? రాజకీయ పార్టీలకు హెచ్చరికా?

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ఆరోపణలు బాహాటముగా వినిపిస్తున్నాయి.

ELECTIONS TO URBAN LOCAL BODIES, 2026 — PROFORMA IX
Statement Showing Poll Percentage

Sl. No.	Name of District	Name of Urban Local Body	No. of Wards	Unanimously Elected		No. of Uncontesting Wards	No. of Contesting Wards	No. of Polling Stations	Total No. of Voters	No. of Votes Polled	Percentage of Votes Polled
				Chairman	No. of Wards					03:00	03:00
1	Nandyal	Allagadda	32	Unanimous Elected	32	0	0	0	0	–	–
2	Nandyal	Atmakur	32	Unanimous Elected	27	1	4	5	4370	2855	65.33
3	Nandyal	Bethemcherla	28	Contesting	0	0	28	56	31285	18938	60.53
4	Nandyal	Dhone	36	Contesting	1	0	35	72	52176	29424	56.39
5	Nandyal	Nandikotkur	32	Contesting	0	0	32	53	36332	24983	68.76
6	Nandyal	Nandyal	52	Contesting	0		52	217	199238	91734	46.04
Total			212		60	1	151	403	323401	167934	51.93

Collector & District Election Authority

మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ శాతం 50 దాటలేదనే ప్రాథమిక సమాచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఎన్నికల సమయంలో కనిపించే ఓటర్ల ఉత్సాహం ఈసారి అంతగా కనిపించకపోవడానికి కారణాలేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నాయకుల మధ్య సమన్వయ లోపమా? ఆశించిన వర్గాలకు టికెట్లు దక్కకపోవడమా? ప్రచారంలో కనిపించిన నిర్లక్ష్యమా? లేక ఓటర్లలో మారుతున్న ఆలోచనా విధానమా? అనే అంశాలపై చర్చ జోరుగా సాగుతోంది.

పోలింగ్‌కు కొద్దిసేపటి ముందు వర్షం కురవడం కూడా ఓటర్ల రాకపై ప్రభావం చూపి ఉండవచ్చని భావిస్తున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఓటర్లకు ఆశించిన స్థాయిలో నగదు చేరలేదని, అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో పంపిణీ జరగలేదని, మరికొన్ని చోట్ల ఓటరు స్లిప్పులు అందలేదని అయితే ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు అందుబాటులో లేవు.

ఇంకొన్ని ప్రాంతాల్లో ఓటర్లు నివాస ప్రాంతాలు మారడం కూడా పోలింగ్‌పై ప్రభావం చూపి ఉండవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దానితోపాటు పట్టణములో వార్డులో గందరగోళం కూడా ఏర్పడిందని, అద్దె ఇళ్ల కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లినప్పటికీ పాత ప్రాంతంలోనే ఓటు ఉండటం, ఓటు వేయడానికి వెళ్లాలంటే ప్రయాణ ఇబ్బందులు ఎదురవడం వంటి పరిస్థితులు కొంతమంది ఓటర్లను పోలింగ్‌కు దూరం చేసి ఉండవచ్చని చర్చ జరుగుతోంది.

అలాగే ఓటు కోసం నగదు పంపిణీ విషయంలోనూ కొన్ని చోట్ల అసంతృప్తి వ్యక్తమైనట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. 'మీరు ఈ ప్రాంతంలో నివసించడం లేదు కదా మీకు ఎందుకు ఇవ్వాలి?', 'ఓటు వేయడానికి వచ్చినప్పుడు ఇస్తాం' అంటూ కొందరు మాట్లాడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి మాటతీరు ఓటర్లలో అసహనానికి కారణమై ఉండవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీల నుంచి మీడియా ప్రచారానికి తగిన ప్రాధాన్యం లభించలేదనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఫలితంగా ఎన్నికల ప్రచారం కొన్ని ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి వెళ్లలేదనే చర్చ జరుగుతోంది.

ఓటు విలువను నగదుతో కొలవలేరు.

ఎక్కువ నగదు పంపిణీ చేస్తేనే ఓటర్లు వస్తారా? తక్కువగా పంపిణీ చేస్తే పోలింగ్ తగ్గుతుందా? అనే ప్రశ్నల కంటే, ఓటర్లు రాజకీయ పార్టీలపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారా? అన్నది ఆలోచించాల్సిన అంశం. అయితే తక్కువ పోలింగ్‌కు నగదు పంపిణీ ఒక్కటే కారణమని కాదని చెప్పడానికి ఆధారాలు లేవు.

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అభివృద్ధికి దిశానిర్దేశం చేసే శక్తి. నగదు పంపిణీ, ఉచిత హామీలకు అతీతంగా అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వానికి ఓటర్లు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే రాజకీయాల్లో విలువలు పెరుగుతాయి.

నంద్యాలలో పోలింగ్ శాతం తగ్గడానికి అసలు కారణాలేమిటన్నది ఎన్నికల గణాంకాలు, ప్రాంతాలవారీగా పోలింగ్ వివరాలు, ఓటర్ల అభిప్రాయాల విశ్లేషణ తర్వాతే స్పష్టమవుతుంది. ఏదేమైనా ఈ ఎన్నికల పోలింగ్ సరళి రాజకీయ పార్టీలకు ఒక ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సందర్భాన్ని కల్పించిందనే చెప్పాలి.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి

బనగానపల్లె, నవంబర్1, పల్లెవెలుగు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఫారెస్ట్ శాఖ బనగానపల్లె డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి.పి.గురువయ్య పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆవరణలోనంద్యాల డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలలో ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యం లో మెడికల్ ఆఫీసర్ రాధారాణి, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి.పి.గురువయ్య మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు .సుస్థిరమైన జీవనశైలిని



వస్తువులను తిరిగి వినియోగించడం, పునర్వినియోగ ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా వనరుల వృథాను అరికట్టవచ్చున్నారు. నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తూ, అనవసరమైన వినియోగాన్ని నివారించాలన్నారు. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. మొక్కలను నాటి, చెట్లను సంరక్షిస్తూ, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని,ఆరోగ్యకరమైన, సుస్థిర ఆహారపు అలవాట్లను పాటిస్తూ, ఆహార వృథాను అరికట్టాలన్నారు. సాధ్యమైనంత వరకు ప్రజా



రవాణా, సైకిల్ వినియోగం, నడకను ప్రోత్సహించాలని,సమాజంలోని ప్రతి ఒక్కరూ సుస్థిర జీవనశైలి అలవర్చుకోవాలన్నారు.

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నివారణకు కృషి చేయాలన్నారు.

పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అవలంబించాలన్నారు.సుస్థిర జీవనశైలిని మన జీవితంలో భాగంగా చేసుకుంటూ, భావితరాల భవిష్యత్తు కోసం మన భూమిని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వైష్ణవి, నర్సింగ్ సూపర్డెంట్ ఈశ్వరమ్మ ,హెడ్ నర్స్ సుజాత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శివశంకర్,బీట్ ఆఫీసర్లు శంకర్ నాయక్ , వెంకట రెడ్డి, సైన్ షావలి తదితరులు పాల్గొన్నారు

మండలంలో ఈడిగ గోవింద్ గౌడ్ ప్రచార జోరు.. ఆదరణ హోరు!

జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి..
ఏసీ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి

హోళగుంద పల్లె వెలుగు నవంబర్:01 మండలంలో జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థి ఈడిగ గోవింద్ గౌడ్ ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయనకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పేదలకు అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని గోవింద్ గౌడ్ చెబుతున్నారు.

ప్రజాసేవే ప్రధాన లక్ష్యం గత కొన్నేళ్లుగా రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఈడిగ గోవింద్ గౌడ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుని తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు చేరువయ్యారు. ప్రస్తుతం జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి ఓటర్ల మద్దతు కోరుతున్నారు.

సామాజిక సేవలో ప్రత్యేక గుర్తింపు

రాజకీయ కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటున్నారు. పేద కుటుంబాలకు సహాయం చేయడం, సామూహిక వివాహాలకు తోడ్పాటు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రచారంలో ఉత్సాహం.. మద్దతుదారుల్లో నూతనోత్సాహం



సహకరించడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో తనవంతు పాత్ర పోషించారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

హోళగుంద మండలంలోని గ్రామాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, విద్యాభివృద్ధికి కృషి చేయడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం, పేదలకు అండగా నిలవడం వంటి లక్ష్యాలతో జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు గోవింద్ గౌడ్ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొంటున్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తూ తన లక్ష్యాలను వివరిస్తున్నారు. ప్రజాసేవకు అవకాశం కల్పించాలని, అభివృద్ధి కోసం తనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మద్దతుదారులు కూడా ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్నారు.

హోళగుంద మండల జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి ఈడిగ గోవింద్ గౌడ్‌కు ఏసీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన మద్దతుదారులు ఓటర్లను కోరుతున్నారు. ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.

నూతన ఆర్యవైశ్య అధ్యక్షులు లను సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు

బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు నూతన ఆర్యవైశ్య అధ్యక్షులు గా నియమితులైన శ్రీ కాల్వ నాగేశ్వర రావు మరియు ఇస్కయాలాప్రసాద్ లను, కలసివారిని సన్మానించిన
కోయిలకుంట్ల ప్రజా సంఘాల నాయకులు
కోవెలకుంట్ల పట్టణం

ఆర్యవైశ్య సంఘం నుండి కోయిలకుంట్ల అభివృద్ధికి పరస్పర సహాయ సహకారాలు ఉండాలని అదేవిదంగా విద్య వైద్యం లాంటి మంచి కార్యక్రమలకు ఆర్యవైశ్య సంఘం ఎల్లపుడు మీరు ముందుండాలని ప్రజా సంఘాల నాయకులు ఆయన ను కోరారు. ఈ కార్యక్రమం లో
ఎం సుధాకర్
సిపిఎం పార్టీ జిల్లా నాయకులు,
కరీం బాషా
పౌరహక్కుల రాష్ట్ర నాయకులు,
వడ్డే సుబ్బారాయుడు



బీసీ సంఘం జిల్లా నాయకులు
బండెల ఓబులేసు
రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు
అప్పపోగు వెంకట సుబ్బయ్య
కుందూపోరాట సమితి నాయకులు,
దండు రామసుబ్బయ్య
ఎమ్. ఎస్. పి. ఎస్ మండల నాయకులు,
బాలు యాదవ్
కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె ఇంచార్జి
అరదేశీ రమేష్
ఎమ్ ఆర్ పి ఎస్ టౌన్ ప్రెసిడెంట్
అదిశేషులు
ఎమ్ ఎస్ పి ఎస్ నాయకులు
మరియు యూత్ నాయకులు కిరణ్ ఫాల్గొన్నారు.

కొత్తూరు సుబ్బరాయుడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి



ప్రసాదాలు అందచేసిన ఆలయ ప్రధాన అర్చకులు.

బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు కొత్తూరు సుబ్బరాయుడు ఆలయంలో శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ

శుభకార్యక్రమమునకు హాజరయిన వైస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర రెడ్డి



పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన వైయస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు నంద్యాల జిల్లా అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన కోనేటి సుధాకర్ ఆహ్వానం మేరకు ఈ రోజు (01-11-2026) కొండమనాయునిపల్లె గ్రామ శివార్లలోని శ్రీ సుంకులమ్మ తల్లి దేవాలయం నందు జరుగుతున్న శుభకార్యంలో

నూతన శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమం నకు హాజరయిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు సంజామల మండలం అల్వకొండ గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి నూతన శివాలయ ప్రతిష్ఠ మహోత్సవంతో పాటు, శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, పార్వతీ దేవి, నందీశ్వర స్వామి, కాలభైరవ స్వామి వార్ల విగ్రహాలు, పంచ ధ్వజ స్తంభాల ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అల్వకొండ గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

గడివేములలో టీడీపీ ఎన్నికల ప్రచారం జోరు.

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలంలోని బిసి కాలనీ ఆదివారం



మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాస్ రెడ్డి మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ దుబ్బ లక్ష్మీదేవి అభ్యర్థితో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. టీడీపీ జడ్పీటీసీ బండి లావణ్య లక్ష్మి , కార్యకర్తలతో కలిసి ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు . బ్యాలెట్ నమూనాను చూపిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు పాణ్యం మార్కెట్ యార్డ్ మెంబర్ రమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బిడుదురు రమణారెడ్డి షణ్ముఖ రెడ్డి, డివిఎన్ రాజు. గడివేముల మూల పెద్దమ్మ గుడి చైర్మన్ దేశం రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా,నాయకులు పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి అభివృద్ధిని చూసి ఓటు వేయండి మహిళ ఎంపీటీసీలు..

పాణ్యం నవంబర్ 1 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని మూడు,నాలుగో ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న మహిళ



అభ్యర్థులు మేనవత్ నారాయణమ్మ భాయ్, మోదరేచ సుజాత భాయ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఆదివారం పాణ్యం గ్రామంలోని పలు కాలనీలలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.రానున్న ఎన్నికల్లో మమ్మల్ని ఎంపీటీసీ అభ్యర్థులుగా ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటామని, మూడు,నాలుగో ఎంపీటీసీ పరిధిలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రచారంలో మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పాలం చంద్రారెడ్డి,లక్ష్మీ నాయక్, ఖాదర్ బాషా , లాయర్ బాబు,విజయ్ కుమార్,టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని నారాయణమ్మ భాయ్, సుజాత భాయ్ విజయానికి మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు.

బిజెపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద



దేవలాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకటరమణ నాయక్ కు మద్దతుగా బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి ఆదివారం రాత్రి పెద్దదేవలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమిలో భాగంగా గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి స్థానాన్ని భారతీయ జనతా పార్టీ వెంకటరమణ నాయక్ కు కేటాయించింది. ఈ మేరకు కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బారెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కూటమిలో ఉన్న నాయకులు అందరూ రమణ నాయక్ విజయానికి కృషి చేయాలని సుబ్బారెడ్డి ఇంటింటా తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మహబూబ్ బాషా, నాయక్, సాయి దత్ తో పాటు జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైస్సార్సీపీ కార్యకర్త మృతి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 1,పల్లెవెలుగు అవుకు గ్రామం సి సి ఆర్ కాలనీ కి చెందిన కురియాల గోవర్ధన్ వయసు (31 సంవత్సరాలు) అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ కార్యక్రమం లో కునుకుంట్ల రామన్న,వాయునంద గౌడ్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో బడి. గుడి కార్యక్రమం.

రుద్రవరం.పల్లె వెలుగు : రుద్రవరం మండలం కొండమాయపల్లి



పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో బడి .గుడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుప్రసిద్ధ ప్రవచనకర్త వద్దిపర్తి పద్మాకర్ ఆధ్వర్యంలో వెలసిన ప్రణవఫీదాన్ ప్రణవ పీఠము ద్వారా గుడి పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగినది. గ్రామాలు పట్టణాలు ఆధ్యాత్మికంగా సంస్కృతి సాంప్రదాయాలు వెల్లివిరిసి ప్రశాంతత నైతికథ ధార్మికతలకు నిలయాలుగా మారుతాయని వద్దిపర్తి వారి ఆశయం. ఈ కార్యక్రమం ప్రొద్దుటూరు శాఖ నిర్వాహకులు సాలూరు మాధవి సారథ్యంలో శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా ముగిసినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆలయ పూజారి గోపి శర్మ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,మస్తాన్ రెడ్డి, పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థులను గెలిపించండి



మహానంది, పల్లె వెలుగు ప్రజలు తమ విలువైన ఓటును వేసి, జనసేన అభ్యర్థులను గెలిపించండని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మైలేరి సురేఖ, నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ఛార్జి మైలేరి మల్లయ్యలు ఓటర్లను కోరారు. ఆదివారం రాత్రి మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో జనసేన అభ్యర్థి మారెడ్డి రామయ్య తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు మిద్దె శివ, జంగం మహేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని చందలూరు గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామ సమీపంలో పవన్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి పొలంలో ట్రాక్టర్ తో సేద్యం పనులు చేసి ట్రాక్టర్ ను ఆపి విశ్రాంతి తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ టైర్లు కాలిపై వెళ్లడంతో కాలికి గాయాలు అయ్యాయన్నారు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం రుద్రవరం 108 వాహనంలో ఈఎంటి ఎం శ్రీనివాసులు, పైలట్ నాగరాజు ప్రథమ చికిత్స చేస్తూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు

కలసపాడు చెన్నారెడ్డిపల్లెలో జనసేన ప్రచార జోరు.. గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని శీలంశెట్టి లక్ష్మయ్య విజ్ఞప్తి

కలసపాడు నవంబర్ 01 (పల్లె వెలుగు):కడప జిల్లా కలసపాడు మండలం చెన్నారెడ్డిపల్లెలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతి గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆమెకు మద్దతుగా



జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, శీలంశెట్టి లక్ష్మయ్య (కడప పార్లమెంట్ నిర్వహణ దళ సభ్యుడు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ), కాజా రహమతుల్లా (ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్)ఈశ్వర్ రెడ్డి, గురుప్రసాద్, రవి, హేమంత్, కంటే పెద్దయ్య, శీలంశెట్టి లక్ష్మయ్య కళ్యాణ్, రమణయ్య, సుమంత్, బొల్లు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులతో పాటు పలువురు జనసేన నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని శీలంశెట్టి లక్ష్మయ్య ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించండి





మహానంది, పల్లె వెలుగు ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నేతలు కోరారు. ఆదివారం మహానంది మండలం ఆర్ఎస్ గాజుల పల్లె గ్రామంలో అభ్యర్థులు ఎంపీటీసీ నాగస్వరపు వెంకటేశ్వరమ్మ, జడ్పిటిసి కిలారి లక్ష్మీదేవిలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అస్లాం భాష, నల్ల బోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు, భాష్యం రాముడు గౌడ్,క్రాంతి కుమార్ యాదవ్, రంగస్వామి, బోనాసి ప్రసాద్, సురేష్ గౌడ్, వీరన్న, శేషు,తదితరులు పాల్గొన్నారు.

కొర్రపోలురు గ్రామంలో దేశం బ్రదర్స్ ఆధ్వర్యంలో టిడిపి ప్రచారం ముమ్మరం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం లో సుదీర్ఘ రాజకీయ అనుభవం (11సం)వరుసగా ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఉన్న సంజీవరెడ్డి వయసుని సైతం లెక్క చేయకుండా ప్రచారంలో పాల్గొని జడ్పిటిసి, ఎంపీటీసీ, ఇద్దరిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికలలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, పాణ్యం శాసన సభ్యులు గౌరు చరిత రెడ్డి అభివృద్ధి చేస్తున్న గురించి కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వం అభివృద్ధి చేసిన పథకాల గురించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని గ్రామంలో ఇంటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్య నారాయణ రెడ్డి, మరియు దేశం నరేంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి,,దేశం బాల సంజీవ రెడ్డి దుబ్బ శ్రీనివాస్ రెడ్డి దుబ్బ సుబ్బారెడ్డి బి.సుధాకర్ రెడ్డి ,యువ నాయకులు దేశం శివ నాగి రెడ్డి డివిఎన్ రాజు, షఫీ, వినోద్, చిన్న అన్వార్, తిరుపతి రెడ్డి,జయన్న సుబ్బారెడ్డి,కొర్రపోలూరు గ్రామ మాజీ సర్పంచ్ మాలిక్ భాష, మహబూబ్ బాషా మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,,



ఓటు హక్కు వినియోగించుకున్న,,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 1 ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి తన సతీమణి నిత్య రెడ్డి తో కలిసి టిబిపి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఆరోగ్యకర జీవనశైలి పర్యావరణ పరిరక్షణపై రుద్రవరం అటవీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం.

రుద్రవరం.పల్లె వెలుగు నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో ఆదివారం బ్రిక్స్ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి, యోగ అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి మూర్తుజావాలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేంజ్ పరిధిలోని అటవీ సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు. ముందుగా కార్యాలయ ఆవరణంలో సిబ్బందితో



కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం యోగ వ్యాయామాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రేంజ్ అధికారి మూర్తుజావాలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా యోగ ధ్యానం శ్వాస సంబంధిత వ్యాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెరుగుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వివరించారు. ఆరోగ్యకరమైన దైనందిన అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా బ్రిక్స్ ప్రాముఖ్యత అంతర్జాతీయ సహకారం సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యతను గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించడం కాలుష్యాన్ని తగ్గించడం వనరులను వృధా చేయకుండా వినియోగించుకోవడం అడవులు, వన్యప్రాణులను రక్షించుకోవడం వంటి అంశాలపై సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు రామకృష్ణ, జేమ్స్ పాల్, మాబు ఖాన్ , శ్రీనివాసులు, బీట్ ఆఫీసర్లు సురేంద్ర గౌడ్, నాగ హుస్సేనయ్య, మదన గోపాల్, నరసింహారెడ్డి, నాగేష్, సుభాష్ ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి.

● రాజకీయ పార్టీల సహకారం అభినందనీయం. ● ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్న ఓటర్లకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా కృతజ్ఞతలు. ● ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో విధులు నిర్వర్తించిన పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులకు అభినందనలు. ● జిల్లాలో 67.06 శాతం పోలింగ్ నమోదు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.ఓటర్లకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని గుర్తించి, ఓటర్లందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన ప్రతి ఒక్క ఓటరికి జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పోలీసుల సేవలు



ప్రశంసనీయం ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు , ఇతర పోలింగ్ అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పోలీసు అధికారులు, సిబ్బంది పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలను సమర్థవంతంగా పర్యవేక్షించారని అభినందించారు. రాజకీయ పార్టీల సహకారం అభినందనీయం ఎన్నికల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీలు సంయమనం పాటిస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు తమవంతు సహకారం అందించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో 67.06 శాతం పోలింగ్ నమోదు జిల్లాలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలో మొత్తం 67.06 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ వెల్లడించారు. అత్యధికంగా నందికొట్కూరు మున్సిపాలిటీలో పోలింగ్ శాతం నమోదైనట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొనడం ప్రజాస్వామ్యంపై వారికున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూములో భద్రపరుస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 3వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల పరిశీలకులు, పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరికీ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజారానికేదిక్కులేదు వార్తకు స్పందన ప్రారంభమైన ప్రచారం

దొర్నిపాడు అక్టోబర్ 31 పల్లె వెలుగు న్యూస్ జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన ఇంద్రావతి తన జనసైనికులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు పోటీ చేసిన అభ్యర్థి ఇంద్రావతి ఇంటింటికి వెళ్లి మీ సమస్యల పరిష్కారం కొరకు మీ వెంటే నడుస్తానని వారికి వాగ్దానం చేస్తున్నారు ,ముఖ్యంగా గ్రామంలో హెల్త్ అండ్ హెల్త్ స్కీమ్ ద్వారా మోసపోయిన వీరారెడ్డి బాధితులకు అండగా ఉంటామని వీధి దీపాలు వెలిగేల చర్యలు తీసుకుంటామని తాగునీటి సమస్య లేకుండా





మొన్న నిన్నటి వరకు ఎలాంటి ప్రచారాలు లేకుండా గ్రామా లు ప్రశాంతంగా ఉన్నాయి, ఇది చూసిన పత్రికా విలేకరులు ప్రచారాలకే దిక్కులేదుప్రశాంత ఓటింగ్ అంట అనే వార్తను పల్లె వెలుగు పత్రికలో ప్రచురితమైంది అందుకు స్పందించిన జనసేన పార్టీ నాయకులు ఆదివారం దొర్నిపాడు గ్రామంలోని ఎస్సీ బీసీ ,కాలనీలో చేస్తామని ,డ్రైనేజీ రోడ్ల పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీలు ఇస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తూ గ్లాస్ గుర్తుకే మీ పవిత్రమైన ఓట్లు వేసి వేయించిన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను, ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్నికొనసాగించారు

జనసేన అభ్యర్థులను గెలిపించండి



రామయ్య తరుపున ఎన్నికల




మహానంది, పల్లె వెలుగు ప్రజలు తమ విలువైన ఓటును వేసి, జనసేన అభ్యర్థులను గెలిపించాలని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మైలేరి సురేఖ, నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ఛార్జి మైలేరి మల్లయ్యలు ఓటర్లను కోరారు. ఆదివారం రాత్రి మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో జనసేన ఎంపీటీసీ అభ్యర్థి మారెడ్డి ప్రచారం నిర్వహించారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు జంగం మహేశ్వరయ్య, మిద్దె శివ, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం.

చాగి గ్రామంలో ముమ్మర ప్రచారం నిర్వహించిన టీడీపీ రాష్ట్ర నాయకులు చాగి మల్లికార్జున రెడ్డి.





ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం-2 పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు చాగి మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో చాగి గ్రామంలో ఆదివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. నారాయణపురం ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

అభివృద్ధికి బాటలు వేసే అభ్యర్థులను గెలిపించండి

ప్రజలు వేసే ప్రతి ఓటు గ్రామాభివృద్ధికి దోహదపడాలని, ఓటును వృథా చేసుకోకుండా అభివృద్ధికి కట్టుబడి ఉన్న అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని చాగి మల్లికార్జున రెడ్డి కోరారు. గ్రామాలు, మండలాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి చంద్రశేఖర్, జడ్పీటీసీ అభ్యర్థి కుమారుడు రాఘవేంద్ర, చాగి రాము, గులేప్ప, చక్రవర్తి, నారాయణపురం మాజీ సర్పంచ్ కారుమంచి చెప్ప, మాజీ ఎంపీటీసీలు శేఖర్, కారెన్న తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అధ్యాత్మిక శోభతో అయ్యప్ప స్వాముల మహా అన్నదాన కార్యక్రమాలు

తాళ్లపూడి, నవంబర్ 01 (పల్లె వెలుగు): స్థానిక



ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించారు. నలభై ఒక్క రోజుల మండల దీక్షల నేపథ్యంలో అయ్యప్ప స్వాములకు, ఇతర భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. బొర్రా శ్రీరామ మూర్తి, ఆయన భార్య వెంకట శ్రీదేవి, అలాగే సింగంశెట్టి రామకృష్ణ, ఆయన భార్య రాజ్యలక్ష్మి దంపతుల కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. మండల దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములతో పాటు భారీ సంఖ్యలో భక్తులు, స్థానికులు విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కొయ్యలగూడెంలో కూడా దిగ్విజయంగా సాగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ మొదలైంది. దాతలు ముందుకొచ్చి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎందరికో స్ఫూర్తి నింపుతున్న ఈ పవిత్ర నిత్య అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, తోటి స్వాములు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేదార్ గురుస్వామి, మై గాపులు సత్యనారాయణ ఇద్దరి గురుస్వాములు పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన భక్తులతో, గురుస్వాముల శరణుఘోషతో, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గుడి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని మారుమోగింది

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

కొవ్వూరు, నవంబర్ 01 (పల్లె వెలుగు): ప్రత్యేక



ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలను ప్రజలకు వివరించారు. మహాత్మా గాంధీ శిష్యుడిగా, దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తిగా శ్రీరాములు సేవలను ఆయన కొనియాడారు. మద్రాసు ప్రెసిడెన్సీలో గురవయ్య, మహాలక్ష్మి దంపతులకు 1901 మార్చి 6న శ్రీరాములు జన్మించారని తెలిపారు. వీర్మాత జై జాబాయ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ఆయన విద్యనభ్యసించారని పేర్కొన్నారు. తెలుగువారిపై తమిళుల నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని గుర్తుచేశారు. 58 రోజుల పాటు దీక్ష కొనసాగించి 1952 డిసెంబర్ 15న అమరులయ్యారని వివరించారు. ఆయన ప్రాణత్యాగ ఫలితంగానే అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. శ్రీరాములు జ్ఞాపకార్థం నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేశారని, ఆయనకు అమరజీవి, ఆంధ్ర జాతిపిత అనే బిరుదులు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగు మాట్లాడే వారి కోసం ప్రాణాలొడ్డిన మహా మనిషి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు

నాలుగో రోజు, వాడపల్లిలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు..

సింహ వాహనంపై యోగనారసింహుడు అలంకరణలో దర్శనం

వాడపల్లి, నవంబర్ 01(పల్లె వెలుగు): కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు ఆదివారం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఆశ్వయుజ బహుళ సప్తమి సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచామృత మండప ఆరాధన,



మహాస్నపనం, ప్రధాన హోమాలు జరిపించారు. అనంతరం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీనివాస కల్యాణాన్ని వేద మంత్రోచ్ఛారణల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాద



వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. సాయంత్రం 5.30 గంటలకు స్వస్తివాచనం, ప్రధాన హోమాలు, స్వామివారికి విశేషార్చన, చతుర్వేద స్వస్తి, దిగ్దేవతా బలిహరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా రాత్రి 7.35 గంటలకు యోగనారసింహ అలంకరణలో స్వామివారిని సింహ వాహనంపై అధిష్ఠింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య సింహ వాహన సేవ కన్నుల పండువగా సాగింది.



స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో వాడపల్లి క్షేత్రం భక్తజన సందోహంతో సందడిగా మారింది

చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమమే అభ్యర్థులను గెలిపిస్తుంది

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



తాళ్లపూడి, నవంబర్ 01 (పల్లె వెలుగు): కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-1 అభ్యర్థి నామన రవి కుమార్, ఎంపీటీసీ-2 అభ్యర్థి గుండుబోగుల దుర్గా నాగిని మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనను ప్రజలకు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఒక్క కొవ్వూరు నియోజకవర్గంలోనే పేద, మధ్యతరగతి ప్రజలకు పది కోట్ల రూపాయలను చెక్కులు, ఎల్ఓసిల రూపంలో అందించిన చంద్రన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నికల బరిలో ఉన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

తాళ్లపూడి, నవంబర్ 01 (పల్లె వెలుగు): మలకపల్లి గ్రామంలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ-1 అభ్యర్థి గెడ్డం వేగులయ్య, ఎంపీటీసీ-2 అభ్యర్థి గెడ్డం చినబాబులకు మద్దతుగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన నాయకులు, తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నిరంతరాయంగా కొనసాగుతున్న, నిత్య అన్నదాన కార్యక్రమాలు

కొయ్యలగూడెం, నవంబర్ 01 (పల్లె వెలుగు): స్థానిక ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించారు. నలభై ఒక్క రోజుల మండల దీక్షల నేపథ్యంలో అయ్యప్ప స్వాములకు, ఇతర భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. మాధవరపు రాజు, ఆయన భార్య లక్ష్మీ దుర్గ, కుమారులు నాగ రాజేష్, కుమార్తె నాగజ్యోతి, జిలేబి గురుస్వామిల కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. మండల దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములతో పాటు భారీ సంఖ్యలో భక్తులు, స్థానికులు విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కొయ్యలగూడెంలో దిగ్విజయంగా సాగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ మొదలైంది. దాతలు ముందుకొచ్చి ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎందరికో స్ఫూర్తి నింపుతున్న ఈ నిత్య అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, తోటి స్వాములు ఆకాంక్షించారు



ఘనంగా వాకర్స్ హెల్త్ క్లబ్ రజితోత్సవాలు

జగ్గంపేట, నవంబర్ 01 (పల్లె వెలుగు): స్థానిక యుటిఎఫ్ భవనంలో వాకర్స్ హెల్త్ క్లబ్



రజితోత్సవాలు ఆదివారం అధ్యక్షుడు పి వీర్రాజు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త కొండబాబును సత్కరించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ సుంకర అల్వార్ దాస్ చేతులమీదుగా ప్రారంభమైన ఈ సంస్థ విశేష సేవలతో రజితోత్సవాలు చేసుకుంటున్న రెండవ క్లబ్ గా నిలిచిందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ కు నలభై, స్థానిక క్లబ్ కు ఇరవై ఐదు ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ లో కూలర్, ఆర్వో ప్లాంట్, ఎమ్మార్వో, సిఐ కార్యాలయాల్లో బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. సీనియర్ వాకర్స్ రెడ్డి సుబ్బారాయుడు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, డాక్టర్ ఎంఎస్ బాలగంగాధర్, ఎం మల్లేశ్వరరావు తదితరులు కొత్త కొండబాబు సేవలను కొనియాడారు. వెత్సా నాగ సత్య, ముమ్మిడివరం సురేష్ మాట్లాడుతూ కోడూరి రంగారావు, కుమ్మరిగంటి మంగన్న, సమ్మెట సాయిరాంలను నాయకత్వంలోకి తీసుకువచ్చిన ఘనత కొండబాబుదే అన్నారు. అనంతరం క్లబ్ సభ్యులకు మెడల్స్ ఇచ్చి కేక్ కట్ చేశారు. తోలేటి సూర్యనారాయణ, సమ్మెట సాయిరాం, ఎం మల్లేశ్వరరావు, వెత్సా నాగ సత్య, ముమ్మిడివరపు సూర్యనారాయణ మూర్తిని కొండబాబు సత్కరించారు. క్లబ్ కార్యదర్శి మానేపల్లి సతీష్ నివేదిక చదివారు. కార్యక్రమంలో వాకర్స్ వెంట్రాప్రగడ రాధాకృష్ణ రావు, పి జోగి రాజు, బొండా వీర సత్య, బొట్టా అప్పలరాజు, కొత్త నాగ పండు, ఇల్ల బుద్ధా జి, సింగంశెట్టి వెంకన్న బాబు, కంటే ఉదయ భాస్కర చౌదరి, నెట్టాల శ్రీనివాస్, కృష్ణా రెడ్డి, మానేపల్లి సాయి, మానేపల్లి వెంకటేశ్వరరావు, వెంకట్, రాజు, తమిళ్ తంబి పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com